కథ

# ఐ లవ్ యూ రా!

డాక్టర్ శ్రీలత

**అది ఈజిప్ట్! కైరో నగరం! సమయం ఉదయం ఏడుగంటలు. అల్లెహకాం స్ట్రీట్‌లోని టీబా హోటల్‌లో అప్పటికే వచ్చేపోయేవారి హడావిడి మొదలయింది. హోటల్ బాల్కనీలో నిలబడి రోడ్ మీద వెళ్తున్న వెహికల్స్‌ను చూస్తూ ఉంది జిజ్ఞాస.**

**ఇంకా రాత్రిమంచు కురుస్తూనే ఉంది. లేలేత బంగారు కిరణాలు మంచును కరిగించాలని వెచ్చబడుతున్నాయి. చిన్నిచిన్న పూలు ఆ కిరణం తగిలి విచ్చుకోవడానికి ఆయత్తమవుతున్నాయి.**

ఆ హోటల్ గిజా పిరమిడ్ కనిపించేంత దూరంలో ఉంది. జిజ్ఞాస దూరంగా మంచుపొరల మధ్య మానవ చారిత్రక ఘట్టంలా మసక మసకగా కనిపిస్తున్న గిజాపిరమిడ్ వైపు తల తిప్పింది. ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఉన్న దాని శిఖరం మానవ అస్తిత్వాన్ని చాటుతున్నట్లనిపించింది. చిన్నసైజు కొండలా ఉంది.

చిన్నప్పుడు చదువుకున్న ప్రపంచపు ఏడు వింతల్లో ఒకటైన ఈజిప్టు పిరమిడ్‌ను తన రూమ్ బాల్కనిలో నుంచి చూడగలగడం చాలా థ్రిల్‌గా ఉంది జిజ్ఞాసకు. అది తన జీవితానికి వచ్చిన చక్కని అవకాశంగా భావించింది.



ఆ అవకాశాన్ని పరిపూర్ణంగా వినియోగించుకోవడానికి బయట బాల్కనీలో చైర్ వేసుకుని చూస్తూ కూర్చుంది. అలా ఎంతసేపటి నుంచి చూస్తుందో కూడా మరచిపోయింది.

"రాచపీనుగ ఒంటరిగా పోదు" అన్న తెలుగు సామెతకు ఈజిప్టు పిరమిడ్స్ సాక్షాలుగా నిరూపిస్తాయి. ఒక్క రాజు మరణిస్తే అతనికి తోడుగా అతని భార్యలనూ, 409 మంది సేవకులనూ, సైనికులనూ పాతిపెడతారనే కథకు ఆధారం ఉన్నా లేకపోయినా స్థానికులు చెప్పే మాటలే నిజమేమోననిపించాయి జిజ్ఞాసకు. చరిత్ర పుటల్లోకి జారి రాజు భార్యల, సేవకుల, సైనికుల అసహాయత కళ్ళకు కనిపించినట్లనిపించింది.

"ఎక్కడికి వెళ్ళినా స్త్రీకి, సామాన్యునికి హింస తప్పదా" అనుకుంది. "ఏవిటి జిజ్జూ ఎండపడుతూంటే అలానే కూర్చుని వున్నావ్? అంటూ దగ్గరగా వచ్చి నున్నుదురు మీద ఉన్న చెమట చుక్కలను కర్చీప్‌తో అద్ది పదా....అందరూ మనకోసం ఎదురుచూస్తున్నారు" అన్నాడు భర్త కిశోర్.

భర్త వైపు నవ్వుతూ చూసి హాండ్‌బాగ్ భుజాన వేసుకుని అతని వెంట నడిచింది. పది నార్తిండియన్ జంటలు, రెండు సౌదీ జంటలు, ఒక పార్సీ జంట, తనకోసమె బస్‌లో ఎదురుచూస్తున్నారు. తామిద్దరూ వచ్చి కూర్చోగానే అందరూ "హాల్..హాయ్.." అంటూ విష్ చేసి ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు.

"మనమీ పదిరోజులు కలిసి ఉండాలి" అని ఇంగ్లీష్‌లో అనుకుని నవ్వుకున్నారు. బస్ బయలుదేరింది. గైడ్ కామెంట్రీ మొదలుపెట్టాడు. వింటూ కిటికీలోనుంచి కైరోనగరం చూస్తూ కూర్చుంది. అనుకోకుండా తలతిప్పి చూసి భర్త తనవైపే చూస్తూండడం గమనించి నవ్వుకుంది.

భర్త కిశోర్‌ను చూస్తే చాలా గర్వంగా ఉంటుంది జిజ్ఞాసకు. పెళ్ళయి నాలుగేళ్ళయినా పెళ్ళయిన కొత్తలో ఎలా ప్రేమించేవాడో అంతకు నాలుగింతలుగా ప్రేమిస్తుంటాడు. ఏడాది ఏడాదికి అతనిలో తనమీద ప్రేమ రెట్టింపయినట్లుగా ఉంటుంది తనకు. మగవాళ్ళు స్త్రీలను హింసిస్తారు అని ఎక్కడయినా చదివితే "ఔనా?" అనుకుంటుంది. "అయ్యోపాపం" అని జాలిపడుతుంది. ఆ పాపం తాలూకు నీడ కూడా తన జీవితంలో సోకనందుకు చాలా గర్వపడుతుంది కూడా.

భర్త తనను అంత ఇదిగా ప్రేమించడానికి కారణం తన

అందమా? అని చాలాసార్లు ప్రశ్నించుకునేది తను. అందానికి మించినదేదో అతన్ని తనకు బంధించి ఉంచుతున్నది. బహుశా అది తన వ్యక్తిత్వమేమో అనుకునేది కూడా.

"ఐనా తనకు కావలసింది అతని ప్రేమకానీ అందుకు కారణంకాదు. ఈ విషయంలో లోతులు వెతక్కూడదు" అనిపించి ఆ విషయం ఆలోచించడం మానేసింది.

"నీకు ప్రపంచం అంతా చూపిస్తాను జిజ్జూ" అన్నపుడు పొంగిపోయింది. తన కాంక్ష అతనికి తెలిసిపోయిందని. అతనన్న మాట ప్రకారం ప్రతి సంవత్సరం రెండు మూడు దేశాలకు వెళ్ళడం అలవాటయింది. నాలుగు సంవత్సరాలతో పది దేశాలు చూశారు. తను హిస్టరీ స్టూడెంట్ కనుక చరిత్ర నేపథ్యం నుంచి విదేశాలను చూడడం ఎంతో ఆనందంగా ఉంది.

"జిజ్జూ ఇదే గొప్పగొప్ప ఈజిప్షియన్ రాజుల మమ్మీలు ఉండే మ్యూజియం" అని కిశోర్ అన్నాడు. అందరితో పాటు తనూ బస్ దిగింది. బస్‌లోంచి దిగుతున్నపుడు తనకు చేయి అందించి పదిలంగా దిగేందుకు సాయం చేశాడు. తనవైపు ఇతర ప్రయాణీకులు ఈర్ష్యగా చూస్తున్నట్లనిపించి నవ్వుకుంది.

"అసలు భార్యాభర్తల అనుబంధాన్ని చూడాలంటే భారతదేశంలోనే చూడాలి. ఇతర దేశాలలో భార్య జ్ఞాపకార్థం ఆమెకోసం ఏవయినా గొప్ప పనులు చేస్తూండవచ్చునేమో కానీ..భార్యను గౌరవించడం..పూజించడం లాంటి పదాలు భారతదేశపు సంస్కృతిలోనే వాడబడతాయి" అని అంటూండే దెప్పుడూ ఫ్రెండ్స్‌తో. "కిశోర్ తనను అపురూపంగా

**అందర్నీ ఓసారి చూసి మళ్ళీ డాన్స్ చూడటంలో పడింది. మెల్లగా ఒక్కో వస్త్రమూ తీసెయ్యసాగింది డాన్సర్. అందరిలోనూ ఇంకా ఉత్కంఠ మొదలయింది. డ్రింక్స్ సప్లై చేయడం మొదలెట్టారు. తలతిప్పి కిశోర్ వైపు చూసింది జిజ్ఞాస. కిశోర్ ఇదంతా ఏవీ పట్టనట్లు కిటికీలోంచి నైలునది ఒడ్డున మెరిసే కిటీకల భవనాలను చూస్తున్నాడు.**

చూసుకోవడమే అందుకు ఉదాహరణ" అంటుంది కూడా.

"జిజ్జూ అంబరిల్లా తీసుకో! బస్‌లోంచి మ్యూజియమ్‌లోకి వెళ్ళేపుడు ఎండపడుతుంది" అని చెప్పి తన షోల్డర్ బాగ్‌లోంచి అంబరిల్లా తీసిచ్చాడు.

బస్‌నుంచీ గేటువరకూ చెట్లే ఉన్నాయి. అక్కడక్కడా నీరెండ పడి బంగారు రంగులో మెరుస్తుంది.

"ఈ మాత్రం ఎండ భరించలేదా తను? కిశోర్ ఆదుర్దాకాకపోతే" అని నవ్వుకుంది. అలా నవ్వుకున్నపుడు ఆమె కళ్ళు విజయగర్వంతో మెరుస్తాయి.

2000 క్రిందటి సంవత్సరాల నుంచీ నిలువ చేసిన మహా రాజులు మహారాణుల..రాజవంశానికి చెందిన ఇతరుల.. చిన్నపిల్లల.. శవాలను చూశాక...

"ఎలా ఉంది మ్యూజియమ్?" అని అడిగాడు కిశోర్.

"ఈజిప్టులు మమ్మీలను తయారుచేసే కాలానికే సైన్స్‌పరంగా చాలా ఎదిగారనిపిస్తూంది. కానీ పిరమిడ్లనూ..మ్యూజియంనూ చూశాక...శవాల దిబ్బలూ...శవపేటికలూ.. శవాల రక్షణ.. శవాల నిలువ.. విషయాల మీద వీళ్ళు కనబరిచిన జ్ఞానాన్ని బ్రతికున్న మానవుల ఉపయోగార్థం ఏదయినా ఇతర ఆర్థిక సామాజిక విధానాల మీద చూపి ఉంటే ఈజిప్టు నాగరికత గతంలోనే నిలిచి పోకుండా భవిష్యత్తును నిర్మించుకుని... కాలగర్భంలో కలిసి పోకుండా, సింధు నాగరికతలాగా ఇప్పటికీ కొనసాగి ఉండేది" అని జిజ్ఞాస అనగానే... తనవైపు సాలోచనగా చూశాడు.

"అందమూ విజ్ఞానమూ రెండూ కలిసి జీవిస్తే నీలా ఉంటుంది" అన్నాడు.

"అంతొద్దు" అని తను అంటే తల వెనక్కి వంచి హాయిగా



నవ్వేశాడు.

ఆ సాయంత్రం టూరిజం వాళ్ళు నైలునదిలో క్రూస్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఒడ్డున ఉన్న నగరపులైట్ల జిలుగులు చూస్తూ "ఐదు దేశాలలో ప్రవహిస్తూ, అతిప్రాచీన నాగరికతను విస్తరిల్లచేసి, ఈజిప్టును సంపన్నం చేసిన ఈనదిని ఈజిప్టులు పవిత్రనదిగా భావించడం సహజమే కదా" అనుకుంటుండగా మ్యూజిక్ స్టార్ట యింది. డైనింగ్ టేబుల్స్ మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో ప్రోగ్రామ్ స్టార్టయింది.

ఒక అరబిక్ యువకుడు పెద్ద లంగాలాంటిది కట్టుకుని దాన్ని. గొడుగులా తిప్పుతూ విన్యాసాలు చేస్తూ అందరి టేబుల్స్ దగ్గరకు వచ్చి ఫోటోలకు ఫోజివ్వసాగాడు. అందరూ ఉత్సాహంగా ఫోటోలు దిగారు. అతను వెళ్ళిపోయాడు. అది బేలి డాన్సని ఈజిప్ట్‌లో మాత్రమే చేస్తారని అక్కడున్న వాళ్ళు చెప్పారు. ఆ తర్వాత ఓ పదహారేళ్ళ అమ్మాయి వచ్చింది. స్కిన్‌టైట్ డ్రస్‌లో మత్స్యకన్యలా ఉంది. శరీరంలో ప్రతి ఒంపునూ ఎక్స్‌పోజ్ చేస్తూంది ఆ డ్రస్. రెండు కాలి బొటనవేళ్ళను ఒకదానితో ఒకటి బిగించి పట్టుకుని ఒళ్ళంతా వణికిస్తూ డాన్స్‌ఫోజ్‌లిస్తూ..మ్యూజిక్‌కు అనుగుణంగా శరీరాన్ని మెలికలు తిప్పుతూంది. శరీరంలోని ప్రతికండరమూ చంచలిస్తూంది. మగవాళ్ళు అందరూ ఉషారుగా చూస్తున్నారు. ఆడవాళ్ళు కాస్త ఇబ్బందిని అనుభవిస్తున్నా తప్పదన్నట్లుగా కూర్చున్నారు. నిండుగా లంగాతో పురుషుడు చేసిన డాన్స్‌ను బహిరంగంగా ఎంజాయ్‌మెంట్‌ను కనబరిచినట్లు.. దీన్ని కనబరచడంలేదెవ్వరూ. కానీ పురుషులు అంతరంగంగా చాలా ఉత్కంఠను భరిస్తున్నట్లుగా ముఖ కవళికలు చెబుతున్నాయి.

అందర్నీ ఓసారి చూసి మళ్ళీ డాన్స్ చూడటంలో పడింది. మెల్లగా ఒక్కో వస్త్రమూ తీసెయ్యసాగింది డాన్సర్. అందరిలోనూ ఇంకా ఉత్కంఠ మొదలయింది. డ్రింక్స్ సప్లై చేయడం మొదలెట్టారు. తలతిప్పి కిశోర్ వైపు చూసింది జిజ్ఞాస. కిశోర్ ఇదంతా ఏవీ పట్టనట్లు కిటికీలోంచి నైలునది ఒడ్డున మెరిసే కిటీకల భవనాలను చూస్తున్నాడు. ఇంతవరకూ..హోరెత్తిస్తున్న మ్యూజిక్ కానీ ఈజిప్టు సుందరి అంగప్రదర్శనతో కూడిన అందం కానీ అతన్ని ఆకర్షించలేదని గమనించి నవ్వుకుంది.

"ఎంత తనను అంతగా ప్రేమిస్తుంటే మాత్రం ఓ ఈజిప్టు బ్యూటీ తనముందు అర్ధనగ్నంగా డాన్స్ చేస్తూంటే కూడా

పట్టించుకోనంత ప్రేమా తనమీద?" అనుకుంది.

బుద్ధిమంతుడిలా ఉన్న భర్తను అక్కడే అందరిముందే ముద్దుపెట్టేసుకోవాలన్నంత ఉద్వేగం కలిగింది.

తనకోసం అతను ఎంజాయ్‌మెంట్ లేకుండా ఉండడం చూసి జాలేసింది. అతన్ని ఎలాగయినా కదిలించి చూడాలన్న చిలిపి కోరిక కలిగింది. "ఏయ్ కిశోర్! చూడు...అందరూ ఎంజాయ్ చేస్తూంటే నువ్వేంటి మహర్షిలాగా నైలునదిని చూస్తూ కూర్చున్నావ్?" అనడిగింది చెవి దగ్గరగా పెదవులు చేర్చి.

ఇబ్బందిగా కదిలి "నన్నొదిలెయ్!" అన్నాడు.


ఇంకా ముద్దొచ్చాడు. భర్తలో అలాంటి బుద్ధుతనం ఏ భార్య కిష్టం ఉండదు మరి? జిజ్ఞాసకు మరింత ఇష్టం.

ఎలాగయినా భర్తను ఆ డాన్స్ చూసేలా చేసి తన భర్తకు ఆ ఎంజాయ్‌మెంట్ అందేలా చేయడం తన భార్యాత్వంలోని గొప్పదనమనుకుంది.

"ప్చ్..చూడు."అని వీల్‌చైర్‌ను గుండ్రంగా తిప్పింది. కరక్టుగా డాన్సర్ ముందుకు వచ్చాడు. టక్కున తలవంచుకుని టేబుల్ మీద ఉన్న గాజుగ్లాసును గుండ్రంగా తిప్పుతూ దాన్నే తదేకంగా చూడ సాగాడు. ఎదురుగా ఉన్న డాన్సర్ ఒక్కో వస్త్రాన్ని విప్పేసి అండర్‌వేర్ బ్రాతో మిగిలిన ఒళ్ళంతా షేక్ చేస్తూ ఒక్కొక్కరి దగ్గరకు వచ్చి వాళ్ళను కౌగిలించుకుని... బుగ్గమీద ముద్దుపెట్టుకునీ.. చెయ్యిపట్టుకుని లాగి.. చక్కలిగింతలు పెట్టి.. తనతోపాటు డాన్స్ చెయ్యమని అడగసాగింది.

కొందరు ముద్దుపెడుతున్నారు. కొందరు గట్టిగా కౌగిలించుకుని వదలి వేస్తున్నారు. కొందరు నడుంపట్టుకుని డాన్స్ చేస్తున్నారు. అందర్నీ కౌగిలించుకుని ఫోటోలకు ఫోజులిస్తూంది. తనవైపు రావడం

"రాత్రి డిన్నరపుడు వెళ్ళింది బాత్‌రూమ్‌కు కాదన్నమాట" అనుకుంది. బాత్‌రూమ్ డోర్ తీసిన చప్పుడుకు కవర్ లోపల పెట్టేసి బ్రీఫ్‌కేస్ మూసేసింది. బయటకు బాల్కనీలోకి వచ్చి చల్లని వెన్నెల వెలుగులో వున్న పిరమిడ్స్‌ను చూస్తూ నిలబడిపోయింది.



గమనించిన కిశోర్ ఒక్కుదుటన లేచి అక్కడ్నుంచీ వెళ్ళబోయాడు.

చటుక్కున చెయ్యిపట్టుకుని ఆపి "ఎక్కడికి" అనడిగింది జిజ్ఞాస.

"టెర్రస్ మీదకు" అన్నాడు.

"కూర్చో" అని ఆర్డర్ పాస్ చేసింది.

"ప్చ్! తెలుసుగా నీకు, నాకిష్టం ఉండదని" అన్నాడు.

మరీ ముద్దొచ్చాడు. ఎలాగయినా కిశోర్‌ను ఆ అమ్మాయితో డాన్స్ చేయించాలి. తన కోసం... తనమీద ఉన్న ప్రేమకోసం.. పరస్త్రీని కన్నెత్తి చూడని భర్త చంటిపిల్లాడిలా కనిపించాడు.

అంతలోకే ఆ అమ్మాయి వచ్చి కిశోర్ భుజమ్మీద చెయ్యేసింది. తేలు మీద పడినట్లు గాభరాగా చెయ్యి తీసేశాడు. కాస్త చికాగ్గా కోపంగా చూశాడు. లేచి నిలబడ్డాడు.

"ప్చ్ అలాచెయ్యకు. అందరిలా నువ్వు ఎంజాయ్ చెయ్యి" అంది జిజ్ఞాస చెవి దగ్గరగా పెదవులు చేర్చి.

ఆ అమ్మాయి కిశోర్‌ను విసురుగా మీదకు లాక్కుని పకపకా నవ్వింది. తూలిపడబోయాడు. చటుక్కున నడుం పట్టుకుని వాటేసుకుంది. విదిలించుకుని చకచకా నడుస్తూ హాలు చివరికి వెళ్ళి మెట్లెక్కి టెర్రస్ మీదకు వెళ్ళిపోయాడు. నడుస్తూ నడుస్తూ తనవైపు కాస్త కినుకగా, చిరుకోపంగా చూశాడు.

"మేడం! మీరు చాలా అదృష్టవంతులు. మీ వారు పర్‌ఫెక్ట్ జెంటిల్‌మెన్" అంది ఆ అమ్మాయి. మళ్ళీ చాలా గర్వంగా చూసింది. ఒక్కసారి అందర్నీ కలియచూసింది. అక్కడున్న రకరకాల దేశస్థుల స్త్రీలు తనవైపు ఈర్ష్యగా చూడడం గమనించింది. మళ్ళీ కళ్ళల్లో గర్వం పొరలు నిండుకున్నాయి.

"ఏ దేశంలో ఉన్నా స్త్రీలు స్త్రీలే" అనుకుంది.

తమతో పాటు వచ్చిన రెండు మూడు నార్త్ ఇండియన్ స్త్రీలు దగ్గరగా వచ్చి "ఆప్‌కా హస్బెండ్ ఆప్ సే బహుత్ ప్యార్ కర్తే హైనా" అనంటే నిలువుగా తలూపింది.

అందరూ కెమెరామెన్ ముందు తీసిన ఫోటోస్‌ను తెచ్చిస్తుంటే చూసుకుంటున్నారు. కాసేపాగి అందర్నీ తప్పించుకుని టెర్రస్ మీదకు నడిచింది. రెండు చేతులూ రెండు జేబుల్లో పెట్టుకుని నల్లని నైలునదిలో కదులుతున్న ఒడ్డుమీద లైట్లను చూస్తూ నిలుచున్నాడు కిశోర్. వెనగ్గా వెళ్ళి రెండు చేతులూ అతని చుట్టూ జరిపి వీపు మీద మొహం ఆనించి.

"ఐలవ్‌యూరా" అంది జిజ్ఞాస. "ఐటూరా" అన్నాడు కిశోర్ తన ఛాతి పైనున్న జిజ్ఞాస రెండు అరచేతుల్ని అదిమి పట్టుకుని.

"ఇలా మరణించినా ఫర్వాలేదు" అనుకుంది జిజ్ఞాస.

ఇద్దరూ కింద ఫ్లోర్‌లోకి వచ్చారు. తమను దాటుకుంటూ డాన్సర్ వెళ్ళిపోయింది. ప్లేట్‌లోకి భోజనం పెట్టుకొస్తున్నా జిజ్ఞాసను "ఇప్పుడే వస్తాను జిజ్జూ" అని హాలు బయటకు నడిచాడు.

"టాయ్‌లెట్‌కు కావచ్చుననుకుంది"

ఆ రాత్రి తను క్లియోపాత్రను మరపించి ఈజిప్టు సామ్రాజ్యంలా బెడ్‌రూమ్‌ను అలరించింది. ప్రతి మనిషీ ముందుగా తనను తాను ప్రేమించుకుంటాడు. ఇకపోతే భార్యాభర్తలు భయపడో, గౌరవం పెంచుకునో, అవసరం కోసమో, బిడ్డల కోసమో ఒకర్నొకరు ప్రేమించడం అందరూ చేసే పనే. కానీ తమ లైఫ్‌పార్టనర్‌ను తనను తానెంత ప్రేమించుకుంటారో అంత ప్రేమించడం చాలా తక్కువ జంటల మధ్య సంభవిస్తుంది. అదే తనకు లభ్యమయిందని గ్రహించినప్పటినుండీ జిజ్ఞాసలో నిండు స్త్రీత్వం పెల్లుబికింది. ఆ ప్రేమవల్లే తను పరిపూర్ణ స్త్రీ అయింది. అతన్ని కూడా పరిపూర్ణ పురుషుడిగా భావించింది.

సాధారణంగా భర్త బ్రీఫ్‌కేస్ ఎవ్వరినీ తీసి చూడనివ్వడు. అంటే భార్యని కూడా. జిజ్ఞాస తెరిచి చూడాలనుకోలేదు కూడా.

తిరుగు ప్రయాణంతో కిశోర్ బాత్‌రూమ్‌లో ఉన్నపుడు కాఫీ తాగాలనిపించింది జిజ్ఞాసకు. తన హాండ్‌బాగ్‌లో పాండ్స్ లేవు. అందుకే బాత్‌రూమ్ డోర్ మునివేళ్ళతో తట్టి "నీ బ్రీఫ్‌లో పాండ్స్ ఉన్నాయా?" అనడిగింది భర్తను. "ఉన్నాయి నేనొచ్చి తీసిస్తాను" అన్నాడు. ఎదురుగా బ్రీఫ్‌కేస్ కనిపించడంతో తనే తీసుకుందామని బ్రీఫ్ కేస్ తెరిచి పాండ్స్ తీసి చేతిలో పట్టుకున్నాక బ్రీఫ్ మూస్తుంటే జారిపడిందో కవర్. పాండ్స్ పక్కనపెట్టి ఆ కవర్ లోపల పెట్టబో తుంటే, జరజరా జారిపడ్డాయి నాలుగు ఫోటోలు. తీసిచూసింది.

క్రూస్‌లో డాన్సర్‌ను గట్టిగా కౌగిలించుకుని ఆత్రంగా ముద్దు పెట్టుకుంటున్న భర్త ఫోటోలు అవి. ఐదారు ఫోజుల్లో ఉన్నాయి. భర్త ముఖంలో తమకం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.

"రాత్రి డిన్నరపుడు వెళ్ళింది బాత్‌రూమ్‌కు కాదన్నమాట" అనుకుంది. బాత్‌రూమ్ డోర్ తీసిన చప్పుడుకు కవర్ లోపల పెట్టేసి బ్రీఫ్‌కేస్ మూసేసింది. బయటకు బాల్కనీలోకి వచ్చి చల్లని వెన్నెల వెలుగులో వున్న పిరమిడ్స్‌ను చూస్తూ నిలబడిపోయింది.

"కిశోర్ రాత్రి డిన్నర్‌టైమ్‌లో వెళ్ళింది టాయ్‌లెట్‌కు కాదన్నమాట" అనుకుంది. అలా అనుకున్నాక...అతని అందమైన వస్త్రాలలోంచి అతని అద్భుతమైన శరీరంలోంచి...అస్థిపంజరం దాపులోనున్న అసలైన మనసు బయటకు కనిపించినట్లైంది.

"తన లోపల గాజుపదార్థమేదో ఛళ్ళున బద్దలైనట్లు అనిపించింది" బహుశా అది భారతీయతేమో? "తను ఇన్నాళ్ళూ నమ్మకమనే భ్రమలో, అతని ప్రేమ అనే కోమాలో ఉందన్నమాట" అనుకుంది.

పిరమిడ్స్‌లోనుంచి భర్త శవంతోపాటు బ్రతికున్న భార్యలను సమాధి చేసిన భార్యల ఆత్మఘోష బయటకు మరణనాదంలా వ్యాపిస్తున్నట్లుగా తోచింది.

"ఆ ఘోష తనలోదా పిరమిడ్‌లోనిదా? అని తర్కించుకోలేదు. కాసేపటికి కిశోర్ వచ్చి తన నడుంచుట్టూ చేతులు సాచి చెవి పక్కగా పెదవులు చేర్చి "ఐలవ్‌యూరా" అని అన్నాడు.

మొట్టమొదటిసారి "ఐటూ" అనలేకపోయింది.